సర్వే.. బూటకం..

సభ.. నాటకం..

చర్ల: అధికారులను నిలదీస్తున్న నాయకులు

నాలుగు పథకాలు..

నాలుగు రోజుల 'జాతర'..!

ఎక్కడ చూసినా ఒక్కటే మాట..
ఎవరిని కదిపినా ఒక్కటే వేదన..

అర్హులకు అన్యాయం చేశారు..!!
అనర్హులను అందలం ఎక్కించారు..!!!

నాలుగు రోజులపాటు 'జాతర'లాగా సాగిన గ్రామసభలు శుక్రవారంతో ముగిశాయి. అర్హులమైన తమకు పథకాల ఫలాలు అందలేదంటూ, అన్నీ ఉన్న అనర్హులకు మాత్రం ఎంపిక జాబితాల్లో చోటు దక్కిందంటూ 'బాధితులు' పెద్ద సంఖ్యలో ఆందోళనలకు దిగారు. అధికారులపై ఆగ్రహోదగ్రులయ్యారు. ఎన్నో ఏళ్ళుగా అద్దె ఇంట్లో ఉంటున్న వారికి ఇందిరమ్మ ఇల్లు దక్కలేదు. ఒకచోట– ప్రభుత్వ ఉద్యోగిని భర్తకు, మరోచోట– ఒకటికి మించి ఇళ్లున్న పెద్దోళ్లకు కూడా ఇళ్లు దక్కాయి. ఇదెక్కడి అన్యాయమని ప్రశ్నించిన పేదోళ్ల నోళ్లను పోలీసులు మూయించారు. ''ప్రజా పాలన పేరుతో తీసుకున్న దరఖాస్తులు ఎక్కడికి వెళ్లాయి..? పేదోళ్ల దరఖాస్తులను చెత్తబుట్టపాలు చేసి, పెద్దోళ్ల పేర్లను మాత్రమే జాబితాల్లో చేరుస్తారా..? ఇదేం అన్యాయమని అడిగితే.. 'మళ్లీ దరఖాస్తు చేసుకోండి' అంటారా..?'' ఇలా, దాదాపుగా అన్ని గ్రామసభల్లో అధికారులను బాధితులైన పేదోళ్లు నిలదీశారు.

వీరందరి ఆవేశం-ఆవేదన-ఆక్రందనను పరిశీలిస్తే అర్థమయ్యేది ఒక్కటే..
వీరందరికీ మొహం చాటేసిన ఎమ్మెల్యేల తీరును చూస్తే అర్థమయ్యేది ఒక్కటే..
వీరందరికీ సమాధానాలు చెప్పలేని అధికారుల నిస్సహాయతతో అర్థమయ్యేది ఒక్కటే..

నాటి సర్వేలన్నీ.. ఓ బూటకం..! **నేటి సభలన్నీ.. ఓ నాటకం..!!**

కొత్తగూడెం అర్బన్: అధికారులను నిలదీస్తున్న ప్రజలు

బూర్గంపహాడ్: సారపాకలో ఆందోళన చేస్తున్న నాయకులు, పాల్వంచ: మున్సిపల్ కార్యాలయంలో వినతులు అందజేస్తున్న ప్రజలు, చర్ల: అధికారులను చుట్టుముట్టిన మహిళలు, బూర్గంపహాడ్: ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు ఇచ్చేందుకు పోటీపడుతున్న ప్రజలు, మహిళలు, చర్ల: అధికారులను నిలదీస్తున్న మహిళ

పాల్వంచ సీఐగా సతీశ్

పాల్వంచ, జనవరి 24: పాల్వంచ సీఐగా కె.సతీష్ శుక్రవారం విధుల్లో చేరారు. ఇక్కడి సీఐ వినయ్‌కుమార్.. ఎస్పీ ఆఫీస్‌కు బదిలీ (అటాచ్) అయ్యారు. ఆయన స్థానంలో, ఖమ్మం స్పెషల్ బ్రాంచ్ సీఐ సతీష్ వచ్చారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd. Aswaraopeta Branch Rep by its Branch Manager it is stated that **Vutukuri Satish,** S/o. Sambamurthi, 51 years, Occ: Business, R/o H No.1-12-14, Near Panchayth Office, Kukunoor Village and Mandal, Eluru District. AP. is creating mortgage against his property shown below as security for the proposed trade loan If anybody having any objection they can send the objections to me or to my client within 5 days from the date of publication of this notice and further objections if any shall not bind my client

SHEDULE OF THE PROPERTY

RCC Building bearing H.No 1-1-224 & 1-1-225 with a plinth area of 1980 Sq feet in house site to an extent of 220 Sq yards or 183.94 Sq Meters bearing Sy. NO 92 situated at Old Palvoncha with in the Municipal limits of Palvoncha town and Mandal, Bhadhradri Kothagudem District. SRO limits of Kothagudem bounded by **East:** Municipal Road 33 feet, **West:** House of Keerthi Pitchaiah 33 feet, **North :** Place of Kodumuri Satyam 60 feet, **South :** Sri Venkateswara Swami Temple 60 feet

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Kothagudem Dt:24.01.2025

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327009-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

'బేటీ బచావో-పడావో' వేడుక

కొత్తగూడెం గణేశ్ టెంపెల్: పోస్టర్ ఆవిష్కరిస్తున్న న్యాయమూర్తి, అధికారులు

కొత్తగూడెం గణేష్ టెంపుల్, జనవరి 24: 'బేటీ బచావో.. బేటీ పడావో'కు పదేళ్లు నిండిన సందర్భంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నవభారత్‌లోని టీజీఎస్‌డబ్ల్యూర్‌జేసీలో వేడుక జరిగింది. డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీ సెక్రటరీ భానుమతి, మహిళా శిశు సంక్షేమాధికారి స్వర్ణలత లెనీనా, సీడీపీవో లక్ష్మీప్రసన్న తదితరులు కలిసి పోస్టర్ ఆవిష్కరించారు.

ఇల్లెందులో..

ఇల్లెందు, జనవరి 24: ఇల్లెందులోని ఎస్టీ బాలికల హాస్టల్‌లో శుక్రవారం బాలికల దినోత్సవం జరిగింది. న్యాయ సేవాసమితి చైర్‌పర్సన్ దేవరపల్లి కీర్తి చంద్రికారెడ్డి, ఇల్లెందు బార్ అసోసియేషన్ సెక్రటరీ కె.ఉమామహేశ్వరరావు, న్యాయవాది వీరేందర్, ఉపాధ్యాయులు సునీత, రాధిక, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచ రూరల్‌లో..

పాల్వంచ రూరల్, జనవరి 24: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో జాతీయ బాలికా దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పద్మ నిర్వహించారు. టీజీవో అసోసియేషన్ అధ్యక్షుడు సంగం వెంకటపుల్లయ్య, ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ డాక్టర్ వేముల కామేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

మణుగూరులో..

మణుగూరు టౌన్: మాట్లాడుతున్న జడ్జి సూర్యారెడ్డి

మణుగూరు టౌన్, జనవరి 24: జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బ్రహ్మంగారి గుట్ట ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. మణుగూరు మెజిస్ట్రేట్ సూర్యారెడ్డి పాల్గొని న్యాయచైతన్య సదస్సులో విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాణి, ప్రెసిడెంట్ మేదరమెట్ల శ్రీనివాసరావు, న్యాయవాదులు విజయరావ్, పద్మావతి భాస్కర్‌రావు, సాయి మోహన్, కోర్టు సూపరింటెండెంట్ సిద్దార్థ శంకర్, సిబ్బంది శ్రీకర్, కోర్టు పీసీ బుచ్చిబాబు, కిషోర్, శ్రీనివాసరావులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాలను, స్టోర్, కిచెన్ తరగతి గదులను పరిశీలించారు.

భద్రాద్రి రామయ్యకు సర్వాంగ స్వర్ణకవచాలంకరణ

మాట్లాడుతున్న శ్రీజీయర్ మఠం అధ్యక్షుడు గట్టు వెంకటాచార్య

భద్రాచలం, జనవరి 24: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5కోట్లతో తయారు చేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచనాలను అర్చకులు ధరింపచేశారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

8న విరాట్ విష్ణుసహస్రనామ స్తోత్ర పారాయణం

భద్రాచలం, జనవరి 24: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఆధ్వర్యంలో స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో ఫిబ్రవరి 8వ తేదీన 20వేల మంది భక్తులతో విరాట్ విష్ణుసహస్రనామ స్తోత్ర పారాయణం నిర్వహించడం జరుగుతుందని శ్రీజీయర్‌మఠం అధ్యక్షుడు గట్టు వెంకటాచార్య తెలిపారు. శుక్రవారం భద్రాచలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భగవద్గీతలో భీష్ముడు పాండవులకు ప్రవచనం చేసిన విష్ణు సహస్రనామ పారాయణం చేసిన రోజు భీష్మ ఏకాదశి నాడు ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. పారాయణానికి వచ్చే భక్తులకు ఉచితంగా విష్ణు సహస్రనామ పుస్తకాన్ని, ప్రసాదాన్ని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో జీయర్ మఠం ప్రధాన కార్యదర్శి నల్లాన్ చక్రవర్తి, వికాస తరంగిణి సమన్వయకర్త, యువవికాస్ సమన్వయకర్త, ప్రజ్ఞా సమన్వయకర్త, ఆర్థిక సమన్వయకర్త, పిన్నింటి కమల, చారుగుళ్ల శ్రీనివాస్, చక్రవర్తుల రఘుపుంగవు, భద్రమారుతి నాగేశ్వరరావు, భగవత్ రామానుజాచార్యుల సేవా సమితి అధ్యక్షుడు తాళ్లపూడి రాముడ, భద్రాద్రి కళాభారతి అల్లం నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించకుంటే నిరవధిక సమ్మె

ఆర్ఎంవోకు వినతిపత్రం ఇస్తున్న శానిటేషన్ సిబ్బంది

భద్రాచలం, జనవరి 24: భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ సెక్యూరిటీ, పేషెంట్ కేర్, ఉద్యోగులు, కార్మికులకు రావాల్సిన వేతనాలను ఫిబ్రవరి 1నాటికి విడుదల చేయకపోతే ఫిబ్రవరి 2 నుంచి సీఐటీయూ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెకు దిగుతామని సీఐటీయూ పట్టణ కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి హెచ్చరించారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో వేతనాల చెల్లించాలని కోరుతూ ఏరియా ఆసుపత్రి ఆర్ఎంవో సంతోష్‌ను కలిసి శానిటేషన్ సిబ్బంది వినతిపత్రం అందజేశారు. కార్మికులకు ఐదు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు రమ, రమణ, కృష్ణ, రమేశ్, నాగరాజు, రమణమ్మ పాల్గొన్నారు.

శానిటరీ న్యాప్‌కిన్‌ల తయారీ ప్రారంభం

టేకులపల్లి, జనవరి 24: ఐటీడీఏ, ఎంఎస్ఎంఈ సహకారంతో టేకులపల్లిలో డ్వాక్రా మహిళలు శానిటరీ న్యాప్‌కిన్‌ల తయారీ చేపట్టారు. దీనిని ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఐటీడీఏ పీఓ రాహుల్ కలిసి శుక్రారం ప్రారంభించారు. పంచాయతీ కార్యాలయంలో కల్యాణలక్ష్మి పథకం లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. తహసీల్దార్ నాగభవాని, ఎంపీడీవో రవీందర్, ఏపీఎం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుభద్రత నియమాలు పాటించాలి

మాట్లాడుతున్న డీఎస్పీ రవీందర్‌రెడ్డి

మణుగూరు టౌన్, జనవరి 24: ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రత నియామకాలు పాటించాలని, దీని వల్ల ప్రమాదాలు జరగకుండా ఉంటాయని మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి అన్నారు. మణుగూరులోని డీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా అన్ని కాలేజీల విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ... ప్రాణం ఎంతో విలువైందని, కానీ చాలా మంది రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవడం, వేగంగా నడపటం, హెల్మెట్లు ధరించకపోవడంతో ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. కార్యక్రమంలో సీఐ సతీశ్‌కుమార్, కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెండుపూటలా నీటిని విడుదల చేయాలి

దుమ్ముగూడెం, జనవరి 24: దుమ్ముగూడెం గ్రామంలో పవిత్ర గోదావరి నదీతీరాన కొలువైన ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవం ఫిబ్రవరి 3 నుంచి 11వ తేదీవరకు నిర్వహించడం జరుగుతుందని, మిషన్ భగీరథ నీటిని ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం రెండు పూటలా అందించాలని పంచాయతీ కార్యదర్శి కిరణ్‌కుమార్‌కు గ్రామస్తులు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి ఇచ్చి నీటిని ఇచ్చేలా చూడాలని ఆ వినతిలో కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మడి రాజేశ్, గ్రామస్తులు హుస్సేన్ అహ్మద్, సారిపల్లి త్రినాథ్ పాల్గొన్నారు.

పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

దుమ్ముగూడెం, జనవరి 24: ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ అందించాలని సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు బొల్లి సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తొలుత తూరుబాక పంచాయతీ కార్యదర్శి ఉబ్బ శ్వేతకు శుక్రవారం వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఉపాధిహామీ పథకంతో లింకు పెట్టకుండా భూమిలేని కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద రూ.12వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో హడావుడిగా మూడు రోజుల్లో గ్రామసభలు జరిపి లబ్దిదారులను గందరగోళానికి గురిచేసిందన్నారు. కార్యక్రమంలో సీపీఎం తూరుబాక శాఖ కార్యదర్శి బిల్లా ముత్యాలరావు, మల్లారెడ్డి, నక్కా సత్యనారాయణ, పోతురాజు, రేవతి పాల్గొన్నారు.

ట్రాక్టర్ ట్రక్కులకు రేడియం స్టిక్కర్లు

దమ్మపేట, జనవరి 24: రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా, ట్రాక్టర్ ట్రక్కులకు వెనుక భాగంలో రేడియం స్టిక్కర్లను పోలీసులు శుక్రవారం అంటించారు. రోడ్డు భద్రత నియమాలపై ట్రాక్టర్ డ్రైవర్లకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

బాక్స్ క్రికెట్ ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం, జనవరి 24: భద్రాచలం ఐటీడీఏలోని గిరిజన మ్యూజియం ఆవరణలో బాక్స్ క్రికెట్ ఏర్పాటు చేసేందుకు ఔత్సాహికుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ఐటీడీఏ పీవో రాహుల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఐటీడీఏ భవిత విభాగంలో ఈనెల 27వ తేదీ సాయంత్రం 5:00 గంటలలోగా దరఖాస్తులు చేసుకోవాలని పీవో కోరారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశ గడువు పొడిగింపు

పాల్వంచ, జనవరి 24: తెలంగాణ ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశానికి గడువును ఈ నెల 29 వరకు పొడిగించినట్లు స్థానిక మార్కెట్ ఏరియాలోని స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ ఏఐ కో–ఆర్డినేటర్ భాస్కర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 98668 06532 నంబర్‌లో సంప్రదించచ్చని సూచించారు.

బ్యాగులు పంపిణీ

పాల్వంచ రూరల్, జనవరి 24: మండలంలోని రంగాపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలను పాల్వంచ ముత్తూట్ మినీ ఫైనాన్స్ గోల్డ్ లోన్ అధికారులు శుక్రవారం పంపిణీ చేశారు. వెంకటాద్రి, రమేష సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి కేంద్రం ఏర్పాటు

లక్ష్మీదేవిపల్లి, జనవరి 24: మండలంలోని మైలారం గ్రామంలో నవ లిమిటెడ్ (పాల్వంచ) యాజమాన్యం ఏర్పాటు చేసిన మంచినీటి కేంద్రాన్ని శుక్రవారం కొత్తగూడెం ఆర్డీవో మధు ప్రారంభించారు. నవ లిమిటెడ్ అధికారులు ప్రసాద్, ఖాదరేంద్రబాబు, ఎన్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

ఇల్లెందు, జనవరి 24: ఇల్లెందు పట్టణం, మండలంలోని కల్యాణలక్ష్మి లబ్ధిదారులు 142 మందికి చెక్కులను ఎమ్మెల్యే కోరం కనకయ్య శుక్రవారం పంపిణీ చేశారు. స్థానిక జేకే సింగరేణి క్లబ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, డీఎస్పీ చంద్రభాను తదితరులు పాల్గొన్నారు.

ఏపీవో మునీర్‌పాషా సరెండర్

భద్రాచలం, జనవరి 24: ఐటీడీఏ కార్యాలయంలోని విద్యుత్‌శాఖ విభాగంలో పవర్ ఏపీవోగా పనిచేస్తున్న మునీర్‌పాషాను మాతృసంస్థకు సరెండర్ చేసినట్లు ఐటీడీఏ పీవో రాహుల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన విధుల పట్ల నిర్లక్ష్య వైఖరి, చట్టబద్ధమైన విధి విధానాలు పాటించకపోవడం, ఐటీడీఏ కార్యాలయ బాధ్యతల్లో నిర్లక్ష్యం కనబర్చడంతో ఎస్సీ కార్యాలయానికి సరెండర్ చేసినట్లు తెలిపారు.

నేడు ముగ్గుల పోటీలు

మణుగూరు టౌన్, జనవరి 24: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రాఘవరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ ఉంటుందన్నారు. ప్రజలు, యువతీ యువకులు, విద్యార్థులు, ఎన్‌జీవోలు పాల్గొనాలని కోరారు.

వ్యక్తి ఆత్మహత్య

కరకగూడెం, జనవరి 24: మండలంలోని రఘునాథపాలెం పంచాయతీ బర్లగూడెం గ్రామ సమీపంలో గల పాతచెరువు వద్ద వలస ఆదివాసీ గ్రామమైన నీలాద్రిపేటగండికి చెందిన కుంజా అడమయ్య (48) శుక్రవారం చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అడమయ్య కొంతకాలంగా మతిస్థిమితం కోల్పోయి తిరుగుతున్నాడు. ఈ క్రమంలో ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి బర్లగూడెం సమీపంలో చెట్టుకు ఉరివేసుకుని మృతి చెందాడు. భార్య కుంజా పొజ్జమ్మ ఫిర్యాదు మేరకు ఎస్సై రాజేందర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుడికి కొడుకు, కూతురు ఉన్నారు.

పాల్వంచలో మరో వ్యక్తి..

పాల్వంచ, జనవరి 24: ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. పాల్వంచలోని తెలంగాణ నగర్‌కు చెందిన చాంద్‌పాషా(45), నవ భారత్ ప్లాంట్‌లో క్యాజువల్ లేబర్‌గా పనిచేస్తున్నాడు. చాంద్‌పాషా దంపతులు ఓ చిన్న విషయంలో గొడవ పడ్డారు. క్షణికావేశానికి లోనైన చాంద్‌పాషా, ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసును ఎస్సై సుమన్ దర్యాప్తు చేస్తున్నారు.

గుండెపోటుతో ఉద్యోగి మృతి

అశ్వారావుపేట (ములకలపల్లి), జనవరి 24: కలెక్టరేట్‌లో సబార్డినేట్‌గా పనిచేస్తున్న లక్ష్మయ్య శుక్రవారం గుండెపోటుతో మృతిచెందారు. ములకలపల్లి మండలం పొగళ్ళపల్లిలో ఆయన ఇంటి వద్ద మృతదేహాన్ని అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి జి.సంజీవరావు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం, సానుభూతి తెలిపారు. ప్రభుత్వం తరపున తక్షణ సాయంగా రూ.30వేలు అందించారు. వారి వెంట తహసీల్దార్ పుల్లారావు, గిర్దావర్ భద్రు, కలెక్టరేట్ సిబ్బంది ఉన్నారు.

పేకాట జూదరుల అరెస్ట్

అశ్వారావుపేట (ములకలపల్లి), జనవరి 24: పేకాట జూదరులను పోలీసులు అరెస్ట్ చేశారు. ములకలపల్లి మండలం చాపరాలపల్లి సమీపంలోని అటవీ ప్రాంతంలో పేకాట స్థావరంపై ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం దాడి చేశారు. నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.ఆరువేలు, ఐదు ద్విచక్ర వాహనాలు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనపర్చుకున్నారు. అప్పటికే మరో నలుగురు పరారయ్యారు. కేసును ఎస్సై దర్యాప్తు చేస్తున్నారు.

కార్యదర్శులపై దాడులు.. పలువురిపై కేసులు..

టేకులపల్లి/ రఘునాథపాలెం, జనవరి 24: టేకులపల్లి గ్రామసభలో తన విధులకు పలువురు ఆటంకం కలిగించారని, తనపై దాడి చేశారని సెక్రటరీ దీప్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు 9మందిపై కేసు నమోదు చేసినట్లు టేకులపల్లి హెడ్ కానిస్టేబుల్ నర్సింహారావు తెలిపారు. రఘునాథపాలెం మండలం బావోజీతండా మహిళా కార్యదర్శితో అదే గ్రామానికి చెందిన తేజావత్ కుమార్ ఘర్షణ పడి ఆమె విధులకు ఆటంకం కలిగించడంతో ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కు మార్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ ఉస్మాన్ షరీఫ్ తెలిపారు.

భూక్యా వాలీకి నివాళి

అశ్వాపురం, జనవరి 24: బీఆర్ఎస్ నాయకుడు, అశ్వాపురం మాజీ ఉపసర్పంచ్ భూక్యా చందూలాల్ మాతృమూర్తి భూక్యా వాలీ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు శుక్రవారం చందులాల్ ఇంటికెళ్లి వాలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి, కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.